## ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమాలు

సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు

3



కెరటం న్యూస్
( సామాన్యుడి ఆయుధం )
సోమవారం 30 డిసెంబర్ 2024 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

# రిమోట్ సెన్సింగ్ ద్వారానే సాగువిస్తీర్ణం గుర్తింపు



- సాగుభూములకే రైతుభరోసా
- వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

రైతుభరోసా కోసం రిమోట్ సెన్సింగ్ ద్వారా సాగు విస్తీర్ణాన్ని గుర్తిం చనున్నట్లు మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు అన్నారు. సాగులో ఉన్న భూమికి మాత్రమే రైతు భరోసా పెట్టుబడి సాయం అందించాలనేదే తమ ముఖ్య ఉద్దేశ్యమని పేర్కొన్నారు. శనివారం సెక్రె టేరియట్ లో వివిధ కంపెనీల ప్రతినిధులతో నిర్వ హించిన సమావేశంలో మంత్రి మాట్లాడారు. సాగు వివరాలను వ్యవసా య విస్తీర్ణాధికారులు ఎప్ప టికప్పుడు నమోదు చేస్తు న్నారని గుర్తు చేశారు. అయితే రైతుభరోసా అమలులో కచ్చితత్వం కోసం ఉపగ్రహ డేటా ద్వారా సాగు భూముల విస్తీర్ణం, సాగును అనువు కాని భూములు, ఏ పంట ఎంత విస్తీర్ణంలో సాగైందనే వివరాలను రిమోట్ సెన్సింగ్ విధానం ద్వారా అంచనా వేయనున్నట్లు పేర్కొన్నారు. అంతేకాకుండా పంటల ఆరోగ్య స్థితి, ఎదుగుదల, చీడపీడల గుర్తింపు, పంటనష్టాన్ని అంచనా వేయడం, పంటల బీమా అమలు కోసమూ నూతన సాంకేతికను అందిపుచ్చుకోవడానికి తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టంచేశారు. ఈ సందర్భంగా గతంలో చేపట్టిన ప్రాజెక్ట్ వివరా లతో పాటు, శ్యాంపిల్స్ గా రెండు మండలాల వివరాలను వివిధ కంపెనీల ప్రతినిధులు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. సాగుకు అనువు కాని ప్రాంతాలను డిజిటల్ మ్యాప్స్ ద్వారా చూపించారు. కంపెనీల ప్రతిని ధులు పూర్తి వివరాలతో సిద్ధంగా ఉండాలని, సాంకేతిక కమిటీ వీటన్నిటిని పరిశీలించి మంత్రి వర్గ ఉపసంఘం నిర్ణయం మేరకు, కేబినెట్ ఆమో దానికి పంపిస్తామని స్పష్టంచేశారు. సమావే శంలో వ్యవసాయ కార్యదర్శి రఘునందన్ రావు, వ్యవసాయ శాఖ డైరెక్టర్ గోపి పాల్గొన్నారు.



2

## కర్షకుల పాలిట కల్పతరువు.... పీహెచ్ఎస్ వారి సత్యభామ, సురేఖ

## లక్ష్మి చిత్రపటానికి ఎమ్మెల్సీ తాతా మధు నివాళులు

4

## ప్రైవేటు వ్యవసాయ మార్కెట్లు నియంత్రణ సాధ్యమా?



- సన్న, చిన్న కమతాల రైతులను సాగు కు దూరం చేసే కుట్ర
- రైతు సదస్సులో తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు

4

## ఎంపీ వద్దిరాజుకు సత్కారం...

3



## ఎంపీ వద్దిరాజు సతీమణి విజయలక్ష్మి దాతృత్వం...

- ఎర్రవరం బాల నర్సింహ స్వామి ఆలయానికి విరాళం
- రూ. 1,01,116 లు అందజేత



ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

సూర్యాపేట జిల్లా కోదాడ మండలంలోని ఎర్రవరం బాల ఉగ్రనరసింహస్వామి దేవాలయ నిర్మాణానికి రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర సతీమణి శ్రీమతి వద్దిరాజు విజయలక్ష్మీ రూ. 1,01,116 ల విరాళం అందజేశారు. ఈ మేరకు ఆమె ఆదివారం ఎర్రవరం లో శ్రీ నర్సింహ స్వామిని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజల అనంతరం స్వామి వారి తీర్థ, ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఆలయ కమిటీ ఛైర్మన్ జగన్నాథం, సభ్యులు రామారావు, ఆలయ ప్రతినిధులకు ఆమె ఈ విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శ్రీమతి విజయలక్ష్మీ గారిని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో శ్రీమతి సంగిశెట్టి పద్మ గారు తదితరులు పాల్గొన్నారు.

# కర్షకుల పాలిట కల్పతరువు.... పీహెచ్ఎస్ వారి సత్యభామ, సురేఖ







ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

దేశంలోని అన్నదాతల అభివృద్ధి ధ్యేయంగా అనేక సంవత్సరాలుగా నాణ్యత... నమ్మకం... కలిగిన విత్తనాలను సరఫరా చేసే ప్రభాకర్ హైబ్రిడ్ సీడ్స్ బెంగళూరు వారి సత్యభామ... సురేఖ... రకం విత్తనాలు మిర్చి రైతుల పాలిట కల్పతరువుగా విరాజిల్లుతున్నాయని ఆ కంపెనీ సీనియర్ మేనేజర్ గంట కృష్ణ అన్నారు. ఆదివారం ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలం కోటపాడు గ్రామంలో పీహెచ్ ఎస్ వారి సత్యభామ, సురేఖ.. రకం మిర్చి సాగుపై వ్యవసాయ క్షేత్ర పర్యటన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఖమ్మం, భద్రాది జిల్లాల్లోని రఘునాథపాలెం, కారేపల్లి, టేకులపల్లి, కొనిజర్ల, ఇల్లందు, జూలూరుపాడు, తల్లాడ, వైరా, ఏన్కూరు, సుజాతనగర్, కొత్తగూడెం, తదితర మండలాలకు చెందిన సుమారు 1200 మంది రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కంపెనీ సీనియర్ మేనేజర్ గంట కృష్ణ... పలు మండలాలు రైతులు మాట్లాడుతూ.....అధిక దిగుబడి అత్యధిక రాబడి వచ్చే హైబ్రిడ్ మిరప విత్తనాలలో ప్రభాకర్ హైబ్రిడ్ సీడ్స్ వారి సత్యభామ... సురేఖ... రకం విత్తనాలు సంచలన దిగుబడులు అందిస్తున్నాయని అన్నారు. ఈ సందర్భంగా సత్యభామ సురేఖ విత్తనాలు సాగుచేసిన రైతులు పగిళ్ల ఉపేందర్... రాంబాబుకు.. కంపెనీ ప్రతినిధులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కంపెనీ డీలర్ ఊటుకూరు నాగేశ్వరరావు, హలవత్ శంకర్, రాధాకృష్ణ, వెంకట్, రాము, నరేష్, యశ్వంత్, తదితరులు పాల్గొన్నారు.

## 9మందితో సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శివర్గం ఎన్నిక





వైరా టౌన్, కెరటం న్యూస్

సిపిఐ(ఎం) పార్టీ వైరా డివిజన్ కమిటీ సమావేశం వైరా బోడేపూడి భవనంలో తాళ్లపల్లి కృష్ణ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో వైరా డివిజన్ కార్యదర్శి వర్గం 9 మందితో ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం ప్రకటించారు. డివిజన్ కార్యదర్శి వర్గంలో భూక్యా వీరభద్రం, సుంకర సుధాకర్, తాళ్లపల్లి కృష్ణ, కొండబోయిన నాగేశ్వరావు, దుగ్గి కృష్ణ, చింతనిప్పు చలపతిరావు, దొంతబోయిన నాగేశ్వరావు, బాణాల శ్రీనివాసరావు, మచ్చ మణి ఎన్నికైనట్లు డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం తెలిపారు. డివిజన్ కమిటీ సమావేశంలో ముఖ్య అతిథిగా పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొంతు రాంబాబు, డివిజన్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. భవిష్యత్ ప్రజా సమస్యలపై అనేక పోరాటాలకు డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ప్రణాళిక రూపొందించినట్లు భూక్యా వీరభద్రం తెలిపారు. కమ్యూనిస్టులు బలపడితేనే ప్రజా సమస్యల పరిష్కారం అవుతాయని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీల అమలు కోసం భవిష్యత్ పోరాటాలు చేస్తామని వారు తెలిపారు. డివిజన్ మహాసభ నిర్వహించిన సింగరాయపాలెం గ్రామ శాఖకు డివిజన్ కమిటీ ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# భారత రాజ్యాంగాన్ని విమర్శించటం అంటే మహిళలను అగౌరవ పరచడమే

- ఐద్వా జిల్లా కార్యదర్శి బండి పద్మ



వైరా టౌన్, కెరటం న్యూస్

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం పట్ల అంబేద్కర్ ను అగౌరపరిచేలా పార్లమెంట్లో ఒక బాధ్యతగల హెూం మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలు రాజ్యాంగంలో మహిళా హక్కులను అవమానించినట్లే అని ఐద్వా జిల్లా కార్యదర్శి బండి పద్మ అన్నారు. ఆదివారం ఐద్వా వైరా పట్టణ కమిటీ సమావేశం బొంతు సమత అధ్యక్షతన బోడేపూడి భవనంలో జరిగింది. ఈ సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ భారతదేశం స్వాతంత్రం వచ్చేనాటికి వివిధ కులాలు, వివిధ జాతులు, వివిధ మతాలు వివిధ ప్రాంతాలు, అనేక సంస్కృతులు సంప్రదాయాలతో ఉందని, ఆనాటి నుంచి నేటి వరకు దీర్ఘకాలికంగా ముందుచూపుతో వివిధ దేశాల అనుభవాలను భారతదేశ ప్రజలను ముఖ్యంగా మహిళలు పట్ల సమానత్వాన్ని కాపాడేందుకు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాసినటువంటి రాజ్యాంగాన్ని నేడు బిజెపి ప్రభుత్వం మార్చేయాలనే పద్ధతిని అవలంబించడం చాలా దుర్మార్గమని, రాజ్యాంగంలో మహిళా రక్షణ కోసం చేసిన చట్టాలు, అభివృద్ధి కోసం పొందుపరిచిన సంస్కరణలు పాలకులు అమలు చేసే దాంట్లో నిర్లక్ష్యం వల్లనే నేటికి మహిళలు అనేక దాడులు హింసలకు గురవుతున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాజ్యాంగబద్ధంగా పరిపాలన చేయటం వల్ల ప్రజలకి ఉపయోగపడుతుందని, రాజకీయ కుట్రతో మనువాదాన్ని చొప్పించి స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు అయిన తర్వాత మళ్లీ మనల్ని వెనక్కి తీసుకుపోయే ప్రమాద ఘంటికలు కనపడుతున్నాయని అన్నారు. దేశంలో జమిలి ఎన్నికల పేరుతో భారత దేశంలో రాజకీయాధిపత్యాన్ని చలాయించాలని బిజెపి భావిస్తుందని, దేశ ప్రజల దీనిని అర్థం చేసుకొని బిజెపి తీసుకునే విధానాన్ని వ్యతిరేకించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు మెరుగు రమణ, జిల్లా కమిటీ సభ్యురాలు గుడిమెట్ల రజిత, పట్టణ కార్యదర్శి తోట కృష్ణవేణి, నాయకులు బత్తుల ప్రమీల, కాంసాని మల్లికాంబ, తాటి కృష్ణకుమారి, మాడపాటి సుజాత, భూక్యా విజయ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ వద్దిరాజుకు సత్కారం...

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

గ్రానైట్ పరిశ్రమకు ఖమ్మం జిల్లా పెట్టింది పేరని,దీని అభివృద్ధికి తన వంతు సహకారం అందజేస్తానని,ఇందులో పనిచేస్తున్న వారి సంక్షేమానికి ఎల్లవేళలా అండగా ఉంటానని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర చెప్పారు.ఈ జిల్లాలోని గనుల నుంచే ఢిల్లీలో ఉన్న పోలీస్ జాతీయ స్మారక మ్యూజియానికి, ఇండియా గేట్ వద్ద నెలకొల్పిన సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి గ్రానైట్‌ను అందజేయడం జరిగిఉదని,ఇది మనందరికి గర్వ కారణమని ఎంపీ రవిచంద్ర వివరించారు.ఖమ్మం గ్రానైట్ ట్రేడర్స్ అండ్ మార్కర్స్ అసోసియేషన్ నూతన సంవత్సర 2025 కేలండర్, డైరీ ఆవిష్కరణ కార్యక్రమానికి ఎంపీ వద్దిరాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఖమ్మం బైపాస్



రోడ్డులోని పీవీఆర్ ఫంక్షన్ హాలులో ఆదివారం జరిగిన కార్యక్రమంలో ఎంపీ రవిచంద్ర మాట్లాడారు. కార్యక్రమానికి హాజరైన ఎంపీ వద్దిరాజుకు అసోసియేషన్ ప్రముఖులు వెంపటి ఉపేందర్, ఎస్కే జానీ, నవీన్ కుమార్, ఫణిశేఖర్ రెడ్డిల నాయకత్వాన పూలుజల్లి ఘన స్వాగతం పలికారు.ఎంపీ వద్దిరాజుకు పుష్పగుచ్ఛమిచ్చి శాలువాతో ఘనంగా సత్కరించారు,కార్యక్రమం అనంతరం ఆయన అసోసియేషన్ ప్రముఖులతో కలిసి భోజనం చేశారు.

# ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమాలు

**సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు**

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమాలను ఉధృతం చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు అన్నారు. స్థానిక ఖమ్మం సుందరయ్య భవనంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు నంద్ర ప్రసాద్ అధ్యక్షతన జరిగిన పాలేరు డివిజన్ విస్తృత సమావేశంలోను న్నా నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి ఏప్రిల్ నెలలో జిల్లా వ్యాప్తంగా రాష్ట్ర ప్రభుత్వాల అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలని, దానికి కార్యచరణ అన్ని డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో చేస్తున్నట్లు ఆయన సందర్భంగా తెలియజేశారు. పాలేరు డివిజన్ సిపిఎం పార్టీకి బలమైన ఉద్యమ నిర్మాణం కలిగిన ప్రాంతమని, ఈ ప్రాంతంలో రైతు,కూలీ పోరాటాలు, విద్యార్థి,యువజన, మహిళా, కార్మిక,పోరాటాలు అనేకం జరిగాయని వాటి వారసత్వాన్ని కొనసాగించేందుకు నేటి కార్యకర్తలు కృషి చేయాలని ఆయన సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా నాయకురాలు బుగ్గ వీటి సరళ మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా మహిళలు ఉద్యమాలకు రావాలని, ఉద్యమాల్లో మహిళల పాత్ర మరింత పెరగాలని ఆమె సందర్భంగా అన్నారు. ఈ సందర్భంగా పార్టీ డివిజన్ కార్యదర్శి బండి రమేష్ మాట్లాడుతూ పాలేరు నియోజకవర్గంలో సిపిఎం పార్టీ బలమైన క్యాడర్ ఉందని, గతంలో ఎమ్మెల్యేగా గెలిచిన అనుభవం కూడా ఉందని, ప్రధాన ప్రతిపక్షంగా కూడా సిపిఎం పార్టీ ఉందని ఆయన గుర్తు చేశారు. మళ్లీ ఆనాటి ఉద్యమాలు తీసుకొని, మరింత ఉత్సాహంతో కార్యకర్తలు, నాయకులు పని చేసి పాలేరు నియోజకవర్గం లో పూర్వ వైభవం తీసుకురావాలని ఆయన కార్యకర్తలకు నాయకులకు పిలుపునిచ్చారు. ఈ నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు షేక్ బషీరుద్దీన్, గొడవర్తి నాగేశ్వర





రావు, ఊరడి సుదర్శన్ రెడ్డి, కొమ్ము శీను, మల్లెల సనమంతరావు, మండల కార్యదర్శిలు తోటకూరి రాజశేఖర్, కె.వి.రెడ్డి, బెల్లం లక్ష్మి పెండ్యాల సుమతి, వేగినాటి మంగతాయారు లతో పాటుగా పెరుమల్లపల్లి మోహన్ రావు నందిగామ కృష్ణ, ప్రతాప్ నేను వెంకటేశ్వర్లు వడ్లమూడి వెంకటేశ్వర్లు, భూక్య నాగేశ్వరరావు, తుళ్లూరు నాగేశ్వరరావు, దాసరి మహేందర్, అంగిరేకుల నరసయ్య, పగిడి కత్తుల నాగేశ్వరరావు రచ్చ నరసింహారావు, శీలం గురుమూర్తి బిక్కసారి గంగాధర్ తో పాటుగా మరో రెండు వందల మంది పాల్గొన్నారు.

# శ్రీనివాసాచార్యులు కుటుంబానికి ఎంపీ వద్దిరాజు పరామర్శ





**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర స్వగ్రామం ఇనుగుర్తికి చెందిన రిటైర్డ్ టీచర్ చించాపట్టణ గోమఠం శ్రీనివాసాచార్యులు ఆదివారం తెల్లవారుజామున మృతి చెందారు.ఈ విషాద వార్త తెలిసిన వెంటనే ఎంపీ రవిచంద్ర తన పెద్దన్న వద్దిరాజు కిషన్ తో కలిసి వెళ్లి శ్రీనివాసాచార్యులు భౌతిక కాయాన్ని సందర్శించి ఘనంగా నివాళులర్పించారు. హన్మకొండ కేఎల్ఎన్ కాలనీ గణేష్ రెసిడెన్సీలోని వారి నివాసానికి చేరుకుని స్వర్గీయ శ్రీనివాసాచార్యులు భౌతికకా యంపై పూలమాల వేసి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు, ఆయన మృతి పట్ల తీవ్ర సంతాపం తెలిపారు.ఆయన సతీమణి పద్మావతి,కుమారులు రవిబాబు, హరిబాబు,కుమార్తెలు శశికళ, విజయలక్ష్మీ, వైజయంతిలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. శ్రీనివాసాచార్యులు పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఎంపీ వద్దిరాజు, ఆయన పెద్దన్న కిషన్ తదితర ప్రముఖులు భగవంతున్ని ప్రార్థించారు.

# క్యాలెండర్ ఆవిష్కరించిన కాంగ్రెస్ నేత సాధు రమేష్ రెడ్డి







**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

ఖమ్మం గ్రానైట్ రైడర్స్ మార్కర్స్ అసోసియేషన్ డైరీ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర నాయకులు సాధు రమేష్ రెడ్డి ఈ సందర్భంగా... గ్రానైట్ పరిశ్రమ సమస్యలపై ప్రసంగించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాదు రమేష్ రెడ్డి మాట్లాడుతూ... గ్రానైట్ అసోసియేషన్ పరిశ్రమలో ఉన్నటువంటి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, సమస్యల పరిష్కారానికి,మన పరిశ్రమలో ఉన్న అటువంటి పెద్దలందరిని కలుపుకొని పోయి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైడర్స్ అండ్ మార్కర్స్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# లక్ష్మి చిత్రపటానికి ఎమ్మెల్సీ తాతా మధు నివాళులు







**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

ఇటివలే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి, వైరా నియోజకవర్గ నాయకులు లకావత్ గిరిబాబు తల్లిగారైన లకావత్ లక్ష్మీ మరణించడంతో నేడు జూలూరుపాడు మండలంలోని మాచినేనిపేట తండా గ్రామంలో లకావత్ లక్ష్మీ గారి చిత్రపటానికి నివాళులర్పించి, లకావత్ గిరిబాబుని వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు & ఎమ్మెల్సీ తాతా మధుసూదన్.. ఈ కార్యక్రమంలో వారితో పార్టీ సీనియర్ నాయకులు యల్లంకి సత్యనారాయణ, మాజీ సోసైటీ చైర్మన్ పోలుదాసు కృష్ణమూర్తి, యదలపల్లి వీరభద్రం, మాజీ జడ్పీటీసీ భూక్య కళావతి సేవా, మాజీ మండల అధ్యక్షుడు చావా వెంకట రామారావు, సొసైటీ డైరెక్టర్లు లకావత్ హేమ్లు, భూక్యా జవహర్ లాల్, మాజీ సర్పంచులు భూక్య రాములు మరియు ఇతర నాయకులు, కార్యకర్తలు తదితరుల పాల్గొన్నారు.

# జనావాసాల నడుమ ఉన్న గ్యాస్ ఏజెన్సీలను తరలించాలి

- **జమిలి ఎన్నికలు ప్రమాదకరం**
- **సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్**

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

జనావాసాలకు దూరంగా ఉండవలసిన వివిధ కంపెనీల గ్యాస్ ఏజెన్సీ గోదాములు జనావాసలా మధ్యనే తమ కార్యకలాపాలు కొనసాగిస్తున్న అని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆవుల అశోక్ అన్నారు. ఆదివారంనాడు స్థానిక రామ నరసయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన ఖమ్మం నగర కమిటీ సమావేశంలో ఆయన ముఖ్య వత్తగా పాల్గొని ప్రసంగిస్తూ అనేక గ్యాస్ కంపెనీలు జనావాసాల మధ్యనే ప్రమాణాలు పాటించకుండా నిర్వహిస్తున్నారని గ్యాస్ సిలిండర్ల వ్యాపారం కొనసాగిస్తున్న,సివిల్ సప్లై అధికారులు స్పందించడం లేదని ఆయన అన్నారు. ప్రారంభంలో ఊరికి దూరంగా ఏర్పాటుచేసిన ఈ కంపెనీలు నగరం విస్తీర్ణం తో జర జనవాసాల మధ్యకు వచ్చాయని అయినా నిబంధనల ప్రకారం జనావాసాల నుండి దూరంగా గ్యాస్ ఏజెన్సీలు



తరలించాలని ఉన్నా కూడా అధికారులు గాలికి వదిలేసారని ఆయన అన్నారు సరైన నిర్వహణ లేకపోతే అనుకోని ప్రమాదం జరిగితే వందలాది ప్రాణాలు గాల్లో కలిసిపోతే దానికి బాధ్యులు ఎవరని ప్రశ్నించారు. ఖమ్మం నగరంలో ఉన్న అన్ని గ్యాస్ ఏజెన్సీ గోదాములను ఊరు వెలుపలకు తరలించాలని ఆయన డిమాండ్ చేశారు. గ్యాస్ సిలిండర్లకు అదనంగా వసూలు చేయటం ప్రభుత్వ కేటాయించిన దానికంటే వెయిట్ తక్కువగా ఉంటున్న గ్యాస్ బండలు అనేకం ప్రజలకు సరఫరా అవుతున్నాయని ఆయన అన్నారు.గ్యాస్ ఏజెన్సీల అక్రమాలపై సివిల్ సప్లై అధికారులు స్పందించాలని ఆయన కోరారు.తక్షణమే గ్యాస్ గోడౌను నగర వెలుపలకు తరలించాలని కోరారు. ఫెడరల్ వ్యవస్థకు ఖూనీ చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నాలుచేస్తూ కేంద్రీకృత పాలనకు ఉపయోగించుకోవటం కోసమే జమిలి ఎన్నికలు తీసుకొస్తున్నారని ప్రాంతీయ పార్టీల మదుగుల స్థానిక ప్రజల ఆకాంక్షలకు భిన్నంగా జమిలి ఎన్నికలు తీసుకొస్తుందని .ఈ విధానంపై పెద్ద ఎత్తున ప్రజలు ప్రజాస్వామ్యకు వాదులు ఉద్యమించాలని ఆయన కోరారు. రాష్ట్రాల హక్కుల పై కేంద్ర పెత్తనంచేయాలని చూస్తుందన్నారు.పాసిస్ట్ ప్రమాదం దేశానికి పొంచి ఉన్న నేపథ్యంలో దానికి వ్యతిరేకంగా ప్రజలు ప్రజాస్వామ్యకు వాదులు పెద్ద ఎత్తున ఉద్యమించాలని కేంద్రం చేసే కుట్రలను అడ్డుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను తక్షణమే నెరవేర్చాలని సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పార్టీ డివిజన్ కార్యదర్శి ఝాన్సీ నాయకులుకే. శ్రీనివాస్ ఇమ్మడివెంకటేశ్వర్లు జిక్కుల భరత్ ర్ సత్తార్ మియా వి వెంకటేష్ కొమరయ్యచిలకల నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటు వ్యవసాయ మార్కెట్లు నియంత్రణ సాధ్యమా?

- **సన్న, చిన్న కమతాల రైతులను సాగు కు దూరం చేసే కుట్ర**
- **రైతు సదస్సులో తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు**

**వైరా, కెరటం న్యూస్ ప్రతినిధి**

ప్రభుత్వ వ్యవసాయ మార్కెట్లు ధ్వంసం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం APMC చట్టంకు 12 సవరణలు చేస్తు నూతన వ్యవసాయ మార్కెట్ విధాన పత్రం విడుదల చేసింది అని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. ఆదివారం వైరా బోడేపూడి వెంకటేశ్వరరావు భవన్‌లో తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో నూతన వ్యవసాయ మార్కెట్ విధాన పత్రం పై చింత నిప్పు చలపతిరావు అధ్యక్షతన జరిగిన రైతు సదస్సు లో రాంబాబు మాట్లాడుతూ రైతులకు సరైన ఆదాయం రావడం లేదు అని అందుకు దేశం లో సన్న, చిన్న కమతాల సాగును సాకుగా చూపి కార్పొరేట్ సంస్థలు సాగులోకి అడుగు పెట్టేందుకు భూమిక సిద్ధం చేస్తుంది అన్నారు. దేశ వ్యాప్తంగా ఉన్న 7057 వ్యవసాయ మార్కెట్లో కనీస ఏర్పాట్లు చేసి రైతులకు గిట్టు బాటు ధర లభించే విధంగా కేంద్ర రాష్ట్ర





ప్రభుత్వాలు ప్రయత్నాలు చేయాలి తప్ప ప్రభుత్వ వ్యవసాయ మార్కెట్లు కు పోటీగా ప్రైవేట్ యాజమాన్యాల చేతుల్లో ఉన్న కోల్డ్ స్టోరేజ్, జిన్నింగ్ మిల్లులు, గోదాములు కూడా వ్యవసాయ మార్కెట్లుగా గుర్తించడం తోపాటు ప్రతి రెవెన్యూ డివిజన్ లో ప్రైవైట్ వ్యవసాయ మార్కెట్ ఏర్పాటు కు అవకాశం కల్పించడం ద్వారా కార్పొరేట్ సంస్థలు వ్యవసాయ మార్కెట్లు ఏర్పాటు, మరియు స్థానిక సంస్థల రైతు బజార్, కూరగాయల మార్కెట్,గ్రామీణ ప్రాంతాల్లో సంతలు సైతం చైన్ సిస్టంలోకి తీసుకురావాలి అనే అలోచన ప్రమాదకరం అన్నారు, లైసెన్స్, ట్రెండింగ్ విధానం లో మార్పులు మూలంగా కార్పొరేట్ సంస్థలు ఏజెంట్లు మార్కెట్ లను స్వాధీనం చేసుకునే అవకాశం ఉందని అన్నారు, 2016 లో తీసుకువచ్చిన ఇ నామ్ మార్కెట్ అమలు కావడం లేదు అని అన్నారు, వ్యవసాయ డిజిటలైషన్ పేరుతో రైతులు కార్పొరేట్ సంస్థలు ప్రభావం లోకి జారుకుంటారు అన్నారు, వ్యవసాయ పెట్టుబడులు పెరుగుటకు విత్తనాలు ఎరువులు, పురుగు మందులు ధరలు విపరీతంగా పెరిగాయ ని కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ పరిశోధనలు కోసం 0.4 శాతం ఖర్చు చేస్తుంటే ఇతర దేశాల్లో 1 నుంచి 2 శాతం ఖర్చు చేస్తున్నారు అని మన దేశంలో కార్పొరేట్ సంస్థలు పై ఆధారపడి వ్యవసాయం కొనసాగుతోంది అన్నారు. భవిష్యత్తులో సన్న, చిన్న కారు రైతులు వ్యవసాయం దివాళా తీసే అవకాశం ఉందని, వ్యవసాయ రంగం పరిరక్షణ కోసం రైతులు పోరాటం అవసరం అన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు, మాజీ ఎంపిపి బొంతు సమత, పారుపల్లి కృష్ణారావు,కురగుంట్ల శ్రీనివాసరావు,నారి కొండ అమరేంద్ర, పారుపల్లి శ్రీనాథ్, రుద్రాక్షల నరసింహా చారి, మల్లెంపాటి ప్రసాద్,వడ్లమూడి మధు , ఎస్ డి పాషా, పాసంగులపాటి చలపతిరావు ,అమరనేని కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రక్త దానం ప్రాణదానంతో సమానం



- **మార్పు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు గుడిమెట్ల రజిత**
- **మార్పు స్వచ్ఛంద సంస్థ రక్తదానం శిబిరం విజయవంతం**

**వైరా, కెరటం న్యూస్ ప్రతినిధి**

మార్పు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో తలసేమియా బాధిత పిల్లల సహాయం కోసం ఆదివారం వైరా మున్సిపాలిటీ పరిధిలోని శాంతినగర్ ప్రభుత్వ పాఠశాల నందు రక్త దానం శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించారు. పలు ప్రాంతాల యువత స్వచ్ఛందంగా వచ్చి రక్తదానం చేశారు. ఈ సందర్భంగా మార్పు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు గుడిమెట్ల రజిత మాట్లాడుతూ రక్త దానం ప్రాణ దానంతో సమానమని, తలసేమియా బాధితులకు సమయానికి రక్తం ఎక్కించక పోతే ప్రాణాలు పోతాయని అన్నారు. శీతాకాలం సీజన్లో చలి తీవ్రత ఎక్కువగా ఉండటంతో తలసేమియా చిన్నారులు రక్తం లభించక చాలా యిబ్బంది పడుతున్నారని, యువత సామాజిక బాధ్యతతో విరివిగా రక్త దానం చేసి తలసేమి యా బాధితుల ప్రాణాలు కాపాడాలని విజ్ఞప్తి చేశారు. మానవత్వంతో స్పందించి రక్తదానం చేసిన ప్రతి ఒక్కరినీ ప్రత్యేకంగా అభినందిం చారు. ఈ కార్యక్రమంలో మార్పు స్వచ్ఛంద సంస్థ కార్యదర్శి గుడిమెట్ల మోహన్ రావు, ఆదూరి ప్రేమ్ కుమార్, రవికుమార్, తిరుపతయ్య, మాదినేని నాగరాణి, జి.వి.రోహన్, రఘు, గుడిమెట్ల రాకేష్, బాలరాజు, ప్రశాంత్, మోదు గు నాగరాణి, సురేష్, వాసు, అయ్యప్ప, అభినయ్, నరెందర్, తదితరులు పాల్గొన్నారు.